ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, కనుకుట్ల సుజాత, W/o శ్రీనివాస్ రెడ్డి, Age 36, Occ: Business, H.No. 12-11/2, గోపాల్‌రావుపేట గ్రామం, ధర్మారం మం||, పెద్దపల్లి జిల్లా, జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ ఉప జిల్లా రిజిస్ట్రేషన్ సుల్తానాబాద్ రెవెన్యూ జిల్లా పెద్దపల్లి మండలం ధర్మారం రెవెన్యూ గ్రామము మేడారం గ్రామపంచాయతి గోపాల్‌రావుపేట పరిధిలోని గ్రామకంఠంలో నిర్మితమైన బెంగ్లూర్ గూన కప్పు గల ఇల్లు నం. 12-11/1, (అసెస్‌మెంట్ నెంబర్ 16) యొక్క నిర్మిత విస్తీర్ణము 751.17 చ||అడుగులు లేక 69.70 చ||మీ||లు, ఖాళీస్థలము విస్తీర్ణము 274.19 చ.గ.లు లేక 229.28 చ.మీలు మొత్తం విస్తీర్ణము 357.66 చ.గ.లు లేక 299.04 చ.మీ.లు ప్రహారిగోడ విస్తీర్ణము 227 చదరపు ఫీట్లు సదరు ఇల్లు మరియు ఖాళీస్థలము యొక్క లో కల ఈ హద్దులు.

తూర్పు : చుక్కారెడ్డి గారి ఇల్లు
పడమర : వెంకట్‌రెడ్డి గారి ఇల్లు
ఉత్తరం : రోడ్
దక్షిణం : వజ్రమ్మ గారి ఖాళీస్థలము

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (4) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.నావిలాలపల్లి.కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, కీర్తి శ్రీలత, W/o అజయ్, వయస్సు 33, వృత్తి Business, H.No. 1-13, KHILAVANAPARTHY Mandal DHARMARAM, Dist PEDDAPALLI రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సుల్తానాబాద్ జిల్లా పెద్దపల్లి, మండలము ధర్మారం రెవెన్యూ గ్రామము ఖిలావనపర్తి గ్రామపంచాయతి ఖిలావనపర్తి గ్రామకంఠం పరిధిలో వున్న గూన పైకప్పు గల ఇంటి నెం. 2-43, (అసెస్‌మెంట్ నెం: 196) మొత్తం విస్తీర్ణము 232.88 చదరపు గజములకు సరియగు చదరపు మీటర్లు 194.79 అగును, ఈ క్రయ ఖాళీ స్థలమునకు లో కల ఈ హద్దులు.

తూర్పు : పల్లె లక్ష్మణ్ గారి ఖాళీస్థలము
పడమర : గ్రామ పంచాయతి రోడ్
ఉత్తరం : మోతె భూమయ్య గారి ఇల్లు
దక్షిణం : సాగంటి రాయమల్లు గాకి ఖాళీస్థలము

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (4) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.నావిలాలపల్లి.కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED TEACHERS

jobs Apply Now!

★ **For Following positions,** Principals, Trained Graduate Teachers for All, Subjects: NUR to 10th, PET/SUPERVISORS. Krishnaveni Talent Schools, Vemulawada, Interview on 11-02-2024, Timings: 9 am to 1 pm. Cont: 9059819019, 9059092677.
NTK-000

ప్లాట్లు కొనబడును

★ **హయత్ నగర్, పెద్ద అంబరిపేట్, పసుమాముల,** రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపలిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★ **త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా** మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

COMMERCIAL FOR SALE

★ **సికింద్రాబాద్, S.D. రోడ్, స్వప్నలోక్-సూర్యకిరణ్** కాంప్లెక్స్, 500 Sft., ఆఫీస్/గోడౌన్, 5వ అంతస్తు, సపరేట్ బాత్‌రూమ్, లిఫ్ట్/పార్కింగ్ కలిగిన కమర్షియల్ స్పేస్ అమ్మకం కొరకు కలదు. సెల్: 9246242210.
NT-319436

CHANGE OF NAME

★ **I, SYED KHAMRUDDIN SARWAR, S/o.** Syed Sarwar, R/o. 1-2-182, Old Bazar, Karimnagar, TS. Changed My Name as SYED QHAMRUDDIN, S/o. Syed Sarwar.
NT-311609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

జీడీకే-2,2ఏ గనిని సందర్శించిన డైరెక్టర్

గోదావరిఖని, ఫిబ్రవరి 10: సింగరేణి ఆర్జీ-1 జీడీకే-2,2ఏ గనిని సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వీకే శ్రీనివాస్ సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. గని మ్యాప్‌లను పరిశీలించి గనిలోపలికి వెళ్లి పని ప్రదేశాలను పరిశీలించారు. భూగర్భ గనిలోపనులుజరుగుతున్న పని ని పరిశీలించి భవిష్యత్‌లో చేపట్టాల్సిన ప్రణాళికల గురించి తగు సూచనలు సలహాలు చేశారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు, రవాణాకు సంబంధించి వివరాలను జీఎంను అడిగి తెలుసుకున్నారు. కోల్ రవాణా త్వరితగతిన అయ్యేలా చూడాలని సూచించారు. పని ప్రదేశంలో తప్పనిసరిగా రక్షణతో కూడిన విధులు నిర్వహించాలని తెలిపారు.

పర్సనల్ అధికారులతో డైరెక్టర్ సమీక్ష

సింగరేణి ఆర్జీ-1,2,3 పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జీఎం కార్యాలయానికి వచ్చిన ఆయన పర్సనల్ అధికారులతో సమావేశమయ్యారు. ఉద్యోగుల సంక్షే మం, డిపెండెంట్ ఉద్యోగులు, పెండింగ్ నామినేషన్స్, సర్వీస్ సంబంధిత విషయా లు, టెర్మినల్ బెనిఫిట్, క్వార్టర్ల కేటాయింపు, గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలోజీఎం చింతల శ్రీనివాస్, ఏజెంట్ చంద్రశేఖర్, ప్రభాకర్, మేనేజర్ రామస్వామి, ఎస్ఓ వీరారెడ్డి , పర్సనల్ అధికారులు ఉన్నారు.

వైద్యాధికారికి సమ్మె నోటీసు అందజేత

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి10: ఈనెల 16 న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనున్నట్లు ఆశ కార్యకర్తలు మండల వైద్యాధికారి మహేందర్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా ఆశ కార్యకర్తలు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు శారద, ఆశ కార్యకర్తలు సునీత, రాధ, సుమలత, మౌనిక, భూలక్ష్మి, స్వరూప, మమత, కృష్ణవేణి ఉన్నారు.

రేపటి నుంచి జగద్గురు బ్రహ్మోత్సవాలు

కటికెనపల్లిలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, ఇన్‌సెట్లో దేవతా విగ్రహాలు

ధర్మారం,ఫిబ్రవరి10: మండలంలోని కటికెనపల్లి పదితలల ఈతమాత సన్నిధిలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఈనెల 12 నుంచి16 వరకు శ్రీజగద్గురు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ సంస్థానాధిపతి కృష్ణమాచార్యులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. గర్భగుడిలో శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమ్మ మూల విరాట్ విగ్రహాలను భక్తుల దర్శనం కోసం ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ప్రతి రోజు అన్నదానం చేసేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. తొలి రోజు గణపతి పూజ, విశేష పూజలు, 13న గోమాత పూజ, కలశ స్థాపన, బోనాలు, 14న స్వామి వారి కల్యాణోత్సవం,15న భగవద్గీత పారాయణం, సామూహిక కుంకుమార్చన,రథోత్సం (జాతర), 16న ఆదిత్య యజ్ఞ మహోత్సవం, కుంభాభిషేకంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆలయ సంస్థానాధిపతి కోరారు.

సింగరేణి పిఆర్‌వో శ్రీకాంత్‌కు జర్నలిజంలో డాక్టరేట్

కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 10 : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రజా సంబంధాల అధికారి శ్రీరాముల శ్రీకాంత్ జర్నలిజంలో డాక్టరేట్ పట్టా పొందారు. కరీంనగర్‌లోని కాపువాడకు చెందిన శ్రీకాంత్ ఎమ్మెస్సీ ఎలక్ట్రానిక్స్, ఎంబీఏ పూర్తి చేశారు. ప్రముఖ పత్రికలో ఏడేళ్ల పాటు సబ్ ఎడిటర్‌గా, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ శాఖలో జూనియర్ గ్రేడ్ ఐఐఎస్ అధికారిగా మూడేళ్ల పాటు సేవలందించారు. ఎనిమిదేళ్లుగా సింగరేణి కాలరీస్‌లో వెల్ఫేర్ ఆఫీసర్‌గా, పర్సనల్ అధికారిగా పనిచేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో కంపెనీ ప్రజా సంబంధాల అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జర్నలిజంపై ఉన్న మక్కువతో 'రోల్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ సోషల్ అండ్ పొలిటికల్ మూవ్‌మెంట్స్ ఏ కేస్ స్టడీ ఆఫ్ తెలంగాణ మూమెంట్' అనే అంశంపై నిజామాబాద్‌లోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో పరిశోధన చేశారు. డాక్టర్ రాజారాం పర్యవేక్షణలో కొనసాగిన ఆయన పరిశోధనలో సామాజిక, రాజకీయ ఉద్యమాల్లో సోషల్ మీడియా బలమైన పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో సోషల్ మీడియా పాత్ర ఎక్కువగా ఉందన్న విషయాన్ని తన పరిశోధన పత్రంలో సమర్పించారు. కాగా, శ్రీకాంత్ డాక్టరేట్ పొందటం పట్ల కో ఆర్డినేషన్ జీఎం, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి ఎం సురేశ్ అభినందించారు.

సమ్మక్క జాతర పనుల పరిశీలన

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి10: మీర్జంపేట మానేరువాగు ఒడ్డున ఈనెల 21 నుంచి జరగనున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి , తహసీల్దార్ జాహెద్‌పాషా, ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎస్ఐ శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఇక్కడ ఎంపీవో గోవర్దన్, కమిటి చైర్మన్లు ఉయ్యాల సుమన్, అశోక్, సభ్యులు మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం , మాజీ సర్పంచులు పుప్పాల నాగార్జునరావు, సిరికొండ కొమురయ్య, సభ్యులు తిరుపతి, సాగర్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలు

గోదావరిఖని, ఫిబ్రవరి 10: సింగరేణి సంస్థ జీడీకే-1 సీఎస్పీ, ఏరియా వర్క్‌షాపులో శనివారం మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలు నిర్వహించారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, కమిటీ అధికారులు, అన్ని షిఫ్టుల సూపర్‌వైజర్లు,ఉద్యోగులకు అవగాహన కల్పిం చారు. సంస్థ పురోభివృద్ధికి సాధించాల్సిన అంశాల గురించి వివరించారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను ప్రణాళికల ద్వారా సాధిస్తే సంస్థ లాభాల బాటలో పయనిస్తుందన్నారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధికారులు లక్ష్మీనారాయణ, రామ్మూర్తి, ఆంజనేయులు, ధనలక్ష్మి, రాజన్న, శ్రవణ్‌కుమార్, దాసరి శ్రీనివాస్, మదన్‌మోహన్, కిరణ్ రాజ్‌కుమార్, రమేశ్‌బాబు, శివనారాయణ, నాగేశ్వరరావు, సారంగపాణి, పద్మ, క్రాంతి తదితరులు ఉన్నారు.

మహాలక్ష్మి దరఖాస్తుల పరిశీలన

సుల్తానాబాద్, ఫిబ్రవరి 10 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా మహాలక్ష్మి పథకంలో వచ్చిన దరఖాస్తులను పెద్దపల్లి ఆర్డీవో మదన్ మోహన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో దరఖాస్తులతో పాటు ఆధార్, రేషన్ కార్డు, గ్యాస్ వినియోగదారు నంబర్, కంపెనీ పేరు తదితర వివరాలను క్షుణ్ణంగా యాప్‌లో డౌన్లోడ్ చేసే విధానాన్ని పరిశీలించారు. ప్రతి ఒక్కరి అర్హులైన కుటుంబల వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి డౌన్లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు ఆర్డీవో వెంట తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్పీలు, ఆశ వర్కర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పీవీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మాజీ ప్రధాని పీవీకి నివాళి

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి10: బహుభాషా కోవిదుడు, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడంపై మండలంలోని ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పీవీని భారతరత్న పురస్కారానికి ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దేశానికి పీవీ చేసిన సేవలు, తెచ్చిన సంస్కరణలను కొనియాడారు. ఇక్కడ ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంఈవో రాజయ్య, ఎంపీవో గోవర్దన్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ధర్మారం,ఫిబ్రవరి10:మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ దయా అరుణ సూచించారు. మండల కేంద్రంలోని గ్రామ సమాఖ్య భవనంలో శనివారం నిర్వహించిన వీఓ సమావేశంలో అరుణ తో పాటు ఫైనాన్షియల్ లిటరసీ ఎస్ సంధ్య హాజరయ్యారు. పలు అంశాలపై సభ్యులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా ఎదగాలని ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పథకాలపై అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. ఆర్థిక ఎదుగుదలకు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆమె సూచించారు.సంఘాల్లో ని సభ్యుల ఆడ పిల్లలు ఉన్నత విద్య నభ్యసించేలా ప్రోత్సాహం అందించాలని ఆమె సూచిం చారు. సఖీ అంగన్‌వాడీ సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్స్ గురించి వివరించారు. కార్యక్రమంలో సీసీ విజయలక్ష్మి, వీవో శిరీష, సఖి కోఆర్డినేటర్ స్వప్న, పారా మెడికల్ స్వప్న పాల్గొన్నారు.

సింగరేణి డైరెక్టర్‌ను కలిసిన ఐఎన్టీయూసీ నాయకులు

గోదావరిఖని, ఫిబ్రవరి 10: సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్‌వీకే ప్రసాద్‌ను ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో కలిసి పలు సమస్యలను విన్నవించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సిద్ధంశెట్టి రాజమౌళి, ధర్మపురి, సమ్మయ్య, లక్ష్మీపతి గౌడ్, శంకర్ రావు, కుమార్, అక్బర్ అలీ, కలవేన శ్యామ్, స్వామి, సదానందం, పోచయ్య తదితరులున్నారు.

మల్టీజోన్-1లో తహసీల్దార్ల ట్రాన్స్‌ఫర్

పెద్దపల్లి/మంథని, ఫిబ్రవరి10: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మల్టీజోన్-1లోని పలువురు తహసీల్దార్లను ట్రాన్స్‌ఫర్ చేస్తూ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సూపరింటెండెట్లు బీ రాజమణి జగిత్యాల, ఈ పుష్పలత ఆసిఫాబాద్ జిల్లాలకు బదిలీ అయ్యారు. మంథని ఆర్డీవో ఆఫీసు ఏవో తూము రవీందర్ ఆసిఫాబాద్ జిల్లాకు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. కమాన్‌పూర్ తహసీల్దార్ వంగల మోహన్‌రెడ్డిని పెద్దపల్లి కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. జగిత్యాల, కరీంనగర్, భూపాలపల్లి జిల్లాలకు చెందిన తహసీల్దార్లు ఎండీ అరీపుద్దీన్, వీ రమేశ్, పీ సుమన్ పెద్దపల్లి జిల్లాకు బదిలీపై రానున్నారు. ఎస్‌సీసీఎల్ గోదావరిఖని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బీ జయశ్రీ యాదాద్రి భువనగిరి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ట్రాన్స్‌ఫర్ అయ్యారు. ఆమె స్థానంలో రాజేందర్‌నగర్ ఆర్డీవో ఈ మల్లయ్య ఇక్కడికి రానున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, చింతల రమేష్, S/o యాదగిరి, వయస్సు 33 సం||లు, వృత్తి: వ్యాపారము, సుల్తానాబాద్ మండలము, పెద్దపల్లి జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సుల్తానాబాద్ జిల్లా కరీంనగర్ మండల పరిషత్ సుల్తానాబాద్ గ్రామ పంచాయతి సుల్తానాబాద్ రెవెన్యూ గ్రామము సుల్తానాబాద్ శివారుకు చెందిన గ్రామపంచాయతి ఇంటి నెం. 2-224 సమీపములో వున్న ఖుష్కి పట్టా ఇంటి నివేశన ఖాళీస్థలము సర్వేనెంబరు 949/అ లో క్రయ విస్తీర్ణము 187.50 చదరపు గజములకు సరియగు చదరపు మీటర్లు 156.76 అగును, ఈ క్రయ ఖాళీ స్థలమునకు లో కల ఈ హద్దులు.

తూర్పు : 10 ఫీట్ల వెడల్పు త్రోవ
పడమర : గరిగె రవిందర్ మరియు ఇతరుల వ్యవసాయ భూమి
ఉత్తరం : హైట్రోస్ ప్రార్థనా మందిరము వారి కొత్తగా నిర్మితమైన రేకుల షెడ్డు (నెం. కేటాయించబడలేదు)
దక్షిణం : శనిగరం చంద్రయ్య గారి ఖాళీస్థలము (గ్రా.పంచాయతి ఇంటి నెం. 2-224)

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (4) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.నావిలాలపల్లి.కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, KANUKUNTLA NARESH S/o. Pochaiah, Age: 35 years, Occ: Business, H.No. 1-1, Kothapalli Mdl: Peddapalli, situated at Kothapalli Gramapanchayath Kothapalli Revenue village Kothapalli mandal: PEDDAPALLI, Dist: PEDDAPALLI, within Registration District Karimnagar and Sub District PEDDAPALLI, All that the part and parcel of open plot in Sy.No. 421 to an extent of 544.50 sq.yards to 455.25 sq.meters Bounded By: లో కల ఈ హద్దులు.

తూర్పు : Existing Dead END Road
పడమర : Open place of chegonda Rajaiah
ఉత్తరం : Open place of Kanukuntla Shankar
దక్షిణం : Open place of Kanukuntla Mallaiah

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (4) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.నావిలాలపల్లి.కరీంనగర్ సెల్: 9849331558

బహుమతులు అందజేస్తున్న అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, మాజీ ఎమ్మెల్యే దాసరి

తల్లిదండ్రుల కలల్ని సాకారం చేయాలి

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 10 : విద్యార్థులు తమ తల్లిదండ్రులు కన్న కలల్ని సాకారం చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. పెద్దపల్లి ట్రినిటీ హైస్కూల్‌లో శనివారం రాత్రి ఫేర్వేల్ డే ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, ట్రినిటీ ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంలో వేడుకల్లో పాల్గొన్నారు. క్రీడలు, చదువుల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, ప్రిన్సిపాల్ రమేశ్ చటర్జీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

'శ్రీవాణి'లో ఆటా..పాట హంగామా

సుల్తానాబాద్, ఫిబ్రవరి 10: విద్యార్థుల డ్యాన్స్‌లు, ఆలోచింపజేసే స్కిట్లు, కేరింతల నడుమ సుల్తానాబాద్ శ్రీవాణి జూనియర్ కాలేజీ వార్షికోత్సవం శనివారం జోరుగా హుషారుగా సాగింది. కళాశాల చైర్మన్, సెక్రటరీ, కరస్పాండెట్ రేకులపల్లి విజయ, శశాంక, సుష్మ హాజరై వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వర్క్‌షాప్

జ్యోతినగర్, ఫిబ్రవరి 10: ఎన్టీపీసీ టీటీఎస్‌లోని సచ్‌దేవ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ లో శనివారం విద్యార్థుల బోధనపై ఉపాధ్యాయులకు యాజమాన్యం వర్కుషాప్, మోటి వేషన్ తరగతులు ఏర్పాటు చేసింది. ప్రఖ్యా త ఫ్రీలాన్స్ కౌన్సిలర్, ట్రైనర్ వనజ మణి, రమేశ్‌లు వక్తలుగా పాల్గొని విద్యార్థులకు బోధనలోని మెలకువలను నేర్పించారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, సృజనాత్మ కతను పెంపొందించేలా అవగాహన కల్పించారు. ఇక్కడ స్కూల్ ప్రిన్సిపాల్ జ్ఞాన్‌చంద్, హెచ్ఎం ఆరన్ జ్యోతి ఉన్నారు.

అర్హులకు 'మహాలక్ష్మి' అందాలి

ఓదెల, ఫిబ్రవరి 10: అర్హులకు మహా లక్ష్మి పథకం వర్తింపజేయాలని ఆర్డీవో మదన్ మోహన్ సూచించారు. కొలనూర్ లో మహాలక్ష్మి పథకం అర్హుల నమోదు ప్రక్రి యను శనివాం పరిశీలించారు. దరఖాస్తులో వివరాలను సరిగా రాయక పోవడంతో ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. తహసీల్దార్ యాకన్న, గిర్దావర్ బండ రాజేందర్, కార్యదర్శి మహేందర్‌రెడ్డి ఉన్నారు.

గుడిసె దగ్ధం

సుల్తానాబాద్ రూరల్, ఫిబ్రవరి 10: నారాయణపూర్‌లో సుమలతకు చెందిన పూరి గుడిసె దగ్ధమైంది. కూలీ పని చేసుకుంటూ ఇద్దరు పిల్లలతో కుటంబాన్ని పోషిచుకుంటుంది. శనివారం కూలీ పనికి వెళ్లింది. మధ్యాహ్నం గుడిసెకు ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించగా గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. అప్పటికే అందులో ఉన్న వస్తువులు, సరుకులు, దుస్తులు, కాలిబూ డిదయ్యాయి. ఎంపీటీసీ రమేశ్ 25 కిలోల బియ్యం, సరుకులు, దుప్పట్లు బాధిత కుటంబానికి అందించారు.

సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు

గోదావరిఖని, ఫిబ్రవరి 10: కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నెల 16న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెకు సీపీఐఎంఎల్ ప్రజా పంథా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. సీపీఐఎంఎల్ ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశం శనివాం జరిగింది. బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. నాయకులు తోకల రమేశ్, గుమ్మడి వెంకన్న, లక్ష్మీ, రాములు, చంద్రయ్య, మార్త రాధ, ఓదెలు, కట్ట సాయి, రాజు, రవికుమార్ పాల్గొన్నారు.

కేసీఆర్ కృషితోనే పీవీకి భారతరత్న

కోల్‌సిటీ, ఫిబ